


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 05-06-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 230 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## శుభం భూయాత్..

# నవరత్నంలా పాలించు

- శారదాపీఠంలో జగన్..
- సీఎం జగన్‌కు శ్రీచరణుల దివ్యాశీస్సులు
- రాజశ్యామలా అమ్మవారికి ప్రత్యేక పూజలు
- జగన్ రాక సందర్భంగా గట్టిభద్రతా ఏర్పాట్లు
- క్యాబినెట్ ముహూర్తం, మంత్రుల పేర్ల విషయమ్మై చర్చ
- ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం



విశాఖపట్నం: తొలిసారిగా 2017లో జగన్ తన పాదయాత్ర ప్రారంభానికి ముందు శారదాపీఠానికి వెళ్లి స్వరూపానందేంద్ర ఆశీస్సులు తీసుకున్న విషయం తెలిసిందే. తాజాగా సీఎం హోదాలో మరోసారి పీఠానికి వెళ్లారు.. ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి విశాఖ చేరుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ఉత్తరాంధ్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు, వైసీపీ నేతలు జగన్‌కు స్వాగతం పలికేందుకు తరలివచ్చారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి జగన్ ప్రత్యేక కాన్వాయ్‌లో పెందుర్తి సమీపంలోని చినముషిడివాడలోని శారదా పీఠానికి చేరుకున్నారు. అక్కడ సీఎం వైఎస్ జగన్‌కు శారద పీఠంలోని వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తర్వాత స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనకు కానుకలు సమర్పించిన జగన్, పాదాభివందనం చేశారు. ఈ సమయంలో జగన్‌ను స్వరూపానందేంద్ర స్వామి ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా ముద్దాడారు. తర్వాత రాజశ్యామల దేవికి జగన్ పూజలు నిర్వహించారు. క్యాబినెట్ ముహూర్తం, మంత్రుల పేర్ల విషయమై స్వామితో సీఎం చర్చించినున్నట్లు తెలుస్తోంది.

ఇక, విశాఖ నుంచి తిరిగి గన్నవరం విమానాశ్రయానికి, అక్కడ నుంచి తాడేపల్లిలోని తన నివాసానికి వెళ్లారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో విశాఖ ఎయిర్ పోర్టు నుంచి చినముషిడివాడ శారదా పీఠం వరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 14 కిలోమీటర్లు అడుగడుగునా పోలీసులను మోహరించారు. జగన్‌కు దారిపొడువునా అభిమానులు భారీగా ఆయన స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సీఎం హోదాలో వైఎస్ జగన్ తొలిసారి విశాఖ పర్యటనకు రావడంతో ఎయిర్‌పోర్టులో అదనపు భద్రతా చర్యలు చేపట్టారు. సాధారణ ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా మరోమార్గం గుండా సీఎం రాకకు ఎయిర్‌పోర్టు అధికారులు ఏర్పాట్లు చేశారు.

**విశాఖలో జగన్‌కు ఘనస్వాగతం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి విశాఖ చేరుకున్న వైఎస్ జగన్‌కు విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ఉత్తరాంధ్ర తరువాయి 7లో..



ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి విశాఖ చేరుకున్న వైఎస్ జగన్‌కు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలుకుతున్న వైకాపా నేతలు

## మానవత్వం చాటిన సీఎం జగన్..

విశాఖ సిటీ: అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తానెప్పుడూ ప్రజల మనిషేనని జననేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి రుజువు చేశారు. ప్రజల గుండె చప్పుడు వినడానికి సదా సిద్ధంగా ఉంటానని చాటి చెప్పారు. విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం జగన్ తరువాయి 7లో..



## మేడిగెడ్డ పనుల పరిశీలన: కేసీఆర్

జగిత్యాల: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంగళవారం తరువాయి 2లో..






# ఆకలి, అవినీతి లేని సమాజం కావాలి

- దైవదర్శనం వలన మానసిక ప్రశాంతత
- ఏడాదికి ఒక్కసారిమాత్రమే ప్రముఖులు రావాలి
- ప్రముఖుల దర్శనంతో సామాన్యులకు ఇబ్బంది వద్దు
- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



తిరుమల: తిరుమల శ్రీవారిని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దర్శించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయానికి వచ్చిన ఆయనకు మహాద్వారం వద్ద అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి ఉపరాష్ట్రపతి శ్రీవారి సేవలో పాల్గొన్నారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఆకలి, అవినీతి లేని సమాజం నిర్మాణం కావాలని ఆకాంక్షించారు. దైవ దర్శనం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందన్న ఆయన.. వర్షాలు బాగా కురవాలి, ప్రకృతి వైప రీత్యాలు లేకుండా చూడాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఏడాదికి ఒకసారి మాత్రమే తరువాయి 2లో..

## ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు



వినయ్ చంద్
విశాఖ జిల్లా కలెక్టర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు భారీగా స్థాన చలనం కలిగింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. పాలనలో పట్టు బిగించేందుకు ఇప్పటికే పలువురు అధికారుల్ని సీఎం జగన్ బదిలీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా రాష్ట్రంలో భారీ సంఖ్యలో అధికారులకు స్థానం చలనం కల్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

**అధికారి పేరు.. బదిలీ అయిన స్థానం**

పీయూష్ కుమార్: వాణిజ్యపన్నుల శాఖ కమిషనర్, క్రాంతిలాల్ దండే: ఇంటర్ బోర్డు కమిషనర్, విజయ్‌కుమార్: తరువాయి 2లో..

## ఏపీ ఎంసెట్‌లో టాప్ ర్యాంకర్లు వీరే..

అమరావతి: ఏపీ ఎంసెట్-2019 ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. తాడేపల్లిలోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి దమయంతి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ విజయరాజు ఫలితాలను విడుదల చేశారు.

ఇంజనీరింగ్ పరీక్షకు 1,85,711 మంది విద్యార్థులు హాజరుకాగా, 1,38,160 మంది (74.39శాతం) ఉత్తీర్ణులయ్యారు.

అగ్రికల్చర్ విభాగంలో 81,916 పరీక్షకు హాజరవ్వగా, 68,512 మంది (83.64శాతం) ఉత్తీర్ణులయ్యారని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ తెలిపారు.

ర్యాంకుల వివరాలను విద్యార్థుల మొబైల్ నంబర్, మెయిల్‌కు పంపనున్నట్లు విజయరామరాజు తెలిపారు. ర్యాంకు కార్డులు జూన్ 10 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు వెల్లడించారు.






# ఆదర్శ హిందీ ప్రేమీమండలి 25వవార్షికోత్సవం



భీమునిపట్నం : ఆదర్శ హిందీ ప్రేమీ మండలి 25వవార్షికోత్సవం పురస్కరించుకుని ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు ఆద్వర్యంలో వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదర్శ ప్రేమీ మండలి గౌరవ అధ్యక్షులు, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు పాల్గొన్నారు.ముందుగా వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చే సి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా నూక రాజు మాట్లాడుతూ హిందీ భాషను ప్రతీఒక్కరూ నేర్చుకోవాల నీ. హిందీ భాష వలన మనం ఏప్రాంతము కైనా వెళ్ళగలమనీ . కృష్ణారావు మాస్టర్ కు హిందీ భాష అంటే ఎనలేని అభిమానమని అన్నారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకుంటే దేశంలో ఎక్కడ కైనా వెళ్లినా ఇబ్బందులు అక్కర్లేదని అన్నారు. తనకు హిందీ భాష అంటే ఎంతో ఇష్టమనీ చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా హిందీ నేర్చుకోవాలనే ఉద్దేశ్యం తోనే ఈ సంస్థ ను స్థాపించామని అన్నారు. త్వరలోనే సొంత భవనం నిర్మించ డానికి చర్యలు తీసుకుంటా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మాష్టర్ దొరబాబు, లైబ్రేరియన్ బి. అప్పారావు, టీచర్ దుర్గాసౌమ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'పదివేల' ఆ(శా)శలతో ఆనందం



దేవరాపల్లి : వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ముఖ్యమంత్రి వై ఎస్ .జగన్ పది వేల జీతం ప్రకటించడం పట్ల ఆశా వర్కర్స్ హర్షం వ్యక్తం చేశారు .మండల కేంద్రము దేవరపల్లిలో మంగళవారం స్థానిక పిహెచ్ సి పరిధిలోని ఆశాలంతా ఆనందంలో మునిగితేలారు .ఈ సందర్భంగా వైద్యాదికారి ఎస్.లలితా, తమ సిబ్బందికి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల యూనియన్ నాయకులు వై.కమల కుమారి, టి.సుజాత మాట్లడుతూ గత ఐదు నెలల నుంచి రావాల్సిన పరితోషక బకాయిలు నేటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే బకాయిలు కుడా అందజేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏ .సుశీల, ఎస్. పార్వతి, ఎల్.మోనికా, కె.రమణమ్మ పాల్గొన్నారు

# బీఎన్ఐ మొదటి వార్షికోత్సవ సంబరాలు

విశాఖపట్నం : తూర్పు గోదావరి జిల్లాలో బీఎన్ఐ మొదటి వార్షికోత్సవ సంబరాలను ఇటీవల ఘనంగా నిర్వహించామని బీఎన్ఐ ఇండియా ఆపరేషన్స్ హెడ్ అతుల్ జోగల్కార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీకర్ కందా తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో 170కి పైగా సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. నాలుగు చాప్టర్స్‌తో గత ఏడాది 26 కోట్ల వ్యాపారం చేశారని వివరించారు. బీఎన్ఐ 32 సంవత్సరాల క్రితం ఏర్పడిందన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్ సంస్థగా అవతరించి.. ప్రస్తుతం 74 దేశాలలో ఉందన్నారు. ఇండియాలో 28 వేల మంది సభ్యులతో 78 నగరాల్లో వ్యాపించి ఉందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 2018లో బీఎన్ఐ ప్రారంభమైందన్నారు. బీఎన్ఐ లో సభ్యులు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు, వ్యాపార రిఫరల్స్ కోసం ప్రతి వారం కలుస్తున్నారని తెలిపారు. ఇక ప్రతి చాప్టర్ నుంచి నిర్ధిష్ట వృత్తి నుంచి ఒకే వ్యక్తికి అవకాశం కల్పించడంతో పోటీ అవకాశాన్ని తొలగిస్తున్నామని పేర్కొన్నారు. బీఎన్ఐ త్వరలోనే అమలాపురం, తునిలో విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. బీఎన్ఐ మూల సూత్రం ప్రకారం.. నేను మీకు వ్యాపారాన్ని ఇస్తే, మీరు నాకు వ్యాపారాన్ని ఇవ్వాలనుకుంటారు అని తెలిపారు. సభ్యులు నేరుగా మొబైల్ యాప్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ సభ్యులను కలిసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న
# జస్టిస్ శ్యామలాకుమార్ సేన్



సింహాచలం : శ్రీవరాహ లక్ష్మి నరసింహస్వామివారిని మాజీ ప్రభుత్వ వెస్ట్ బెంగుళూరు మరియు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఉత్తర ప్రదేశ్ జస్టిస్ శ్యామలాకుమార్ సేన్ కుటుంబసమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా .బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

# మహిళల రక్షణకు శక్తి బృందాలు సమర్ధవంతంగా పని చేయాలి

## మహిళా పిఎస్ డిఎస్పీ సిహెచ్. పెంటారావు



విజయనగరం: జిల్లాలో శక్తి బృందాలు మహిళలపై వేధింపులను నియంత్రించేందుకు సమర్ధవంతంగా పని చెయ్యాలని నోడల్ అధికారి మరియు మహిళా పిఎస్ డిఎస్పీ సిహెచ్. పెంటారావు శక్తి బృందాలకు దిశా నిర్ధేశం చేసారు. జిల్లాఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశాలతో శక్తి బృందాలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో శక్తి బృందాలకు మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించారు. అంతేకాకుండా, క్షేత్ర స్థాయిలో శక్తి బృందాలు నిర్వహించాల్సిన విధులు గురించి శక్తి మహిళలకుడిఎస్పీ పెంటారావు దిశా నిర్దేశం చేసారు. శక్తి బృందాలు నిర్వర్తించే విధులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకునివేదించాలన్నారు. చిన్న వయస్సు కలిగిన విద్యార్ధినులు ఎక్కువగా మోసపోతున్నారని, వారి లక్ష్యంగా వేధింపులకు పాల్పడే ఆకతాయిల భరతం పట్టాలన్నారు. కళాశాలలు, బస్టాప్‌లు, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, మహిళలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాలకు చేరుకొని, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాల పట్ల అవగాహన కల్పించాలని శక్తిబృందాల సభ్యులకు డిఎస్పీ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కంట్రోల్ రూం సిఐ సుభద్రమ్మ, శక్తి బృంద సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 9న శ్రీకంచి కామాక్షి సమేత
# ఏకాంబరేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టలు



విజయనగరం : స్థానిక బొండాడ వీధిలోశ్రీకంచి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టలు ఈ నెల 9వ తేదీన ఉదయం జరుగుతాయని ఆలయ అధ్యక్షులు అప్పల భక్తుల సోమరాజు తెలిపారు. ఈ సందర్భంగా 5వ తేదీ నుంచి ప్రతిరోజు సాయంత్రం భక్తులచే విష్ణు, లలిత సహస్రనామపారాయణ, భక్తి గీతాలు జరుగుతాయని తెలిపారు. ఋుగ్వేదపండితులు యన మంత్ర వేణుగోపాల శాస్త్రి పర్యవేక్షణలో 9వ తేదీన శాంతి . పౌష్టిక హెూమాలు, విగ్రహ ప్రతిష్టతలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో నారాయణ, రవిబాబు, సురేష్ బాబు పాల్గొన్నారు.

## ఈనెల 7వ తేదీన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సు

విజయనగరం: ఈనెల 7వ తేదీన జిల్లాలో కొత్తవలస ఎం.పి.డిఒ హాలులో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ధిక సంస్థ ఎం.ఎస్.ఎం.ఇ ఫెసిలిటేషన్ కేంద్రం సీనియర్ మేనేజర్ ఎం.ఎస్.వెంకటరావు తెలిపారు. పరిశ్రమలకు కావలసిన అనుమతులు, జిల్లాలో పరిశ్రమలకు ఉండే అవకాశాలు, ప్రోత్సాహకాలు, రాయితీలు ఈ సదస్సులో తెలియజేస్తామని పేర్కొన్నారు. ఆర్ధికసంస్థచే నూతనంగా ప్రారంభించబడిన యువపారిశ్రామికవేత్తల పథకాలు, ఇతర స్కీములు, ఫెసిలిటేషన్ కార్యక్రమాలు వివరిస్తామని తెలిపారు. ఈ అవకాశం ఎస్.కోట, ఎల్.కోట, వేపాడ, జామి, కొత్తవలస ప్రాంతాల పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి జగన్

**- క్యాన్సర్ పేషెంటకు వైద్యానికి నిధులు మంజూరుకు కలెక్టర్‌కు ఆదేశాల - కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ నార్త్ కన్వీనర్ కె.కె.రాజు**





విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గ లో 38 వ వార్డులో నివసిస్తున్న నీరజ్ కుమార్ అనే విద్యార్థి గత కొంత కాలంగా కేన్సర్ తో బాధపడుతూ బసవ తారక కేన్సర్ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నారు పూర్తిగా నయం కావాలంటే 20 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పరు. ఈ విషయం తెలిసిన ఉత్తర నియోజకవర్గ వైవైఎస్సార్ పార్టీ కన్వీనర్ కె కె స్పందించి రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి వెళ్లారు.

మంగళవారం విశాఖ పర్యటన ముగించుకుని తిరిగి పయనం అయిన జగన్ కు కనపడేలా క్యాన్సర్ పేషెంట్ నూ కాపాడాలని ఎయిర్ పోర్ట్ లో కొందరు పట్టుకున్న బ్యానర్ చూసి చలించిపోయారు.

క్యాన్సర్ తో బాధపడుతు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నీరజ్ అనే తమ స్నేహితుడిని కాపాడాలని నీరజ్ స్నేహితులు కోరటంతో తక్షణం అక్కడ వున్న కలెక్టర్ ను పిలిచి నిధులు మంజూరుకు ఆదేశాలు ఇచ్చిన జగన్ తన నియోజకవర్గంలో క్యాన్సర్ పేషెంట్ కు తక్షణం సాయం అందించిన సిఎంకు వైసిపి నార్త్ కన్వీనర్ కెకె రాజు కృతజ్ఞతలు తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

పురపాలక శాఖ కమిషనర్, గిరిజా శంకర్ః పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్, లక్ష్మీనృసింహంః సీఆర్డీయే కమిషనర్, కాటమనేని భాస్కర్ః పర్యాటక, యువజన, సాంస్కృతిక శాఖ ఎండీ, పద్యుమ్నః మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కమిషనర్, ఎం.ఎం.నాయకః ఎక్సైజ్ శాఖ కమిషనర్, హర్షవర్దన్ః సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్, ప్రవీణ్‌కుమార్ః వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్, జె.మురళిః ముఖ్యమంత్రి ఓఎస్డీ, విజయః సీఆర్డీయే అదనపు కమిషనర్, పి.సీతారామంజనేయులు (ఐపీఎస్)ః రవాణా శాఖ కమిషనర్, చిరంజీవి చౌదరి (ఐఎఫ్ఎస్)ః ఉద్యాన శాఖ కమిషనర్, శామ్యూల్ ఆనంద్ః గుంటూరు జిల్లా కలెక్టర్, పి. భాస్కర్ః ప్రకాశం జిల్లా కలెక్టర్, డి. మురళీధర్ రెడ్డిః తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్, ఎంవీ శేషగిరిబాబుః నెల్లూరు జిల్లా కలెక్టర్, ఎస్.సత్యనారాయణః అనంతపురం జిల్లా కలెక్టర్, ముత్యాల రాజుః పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్, వినయ్ చంద్ : విశాఖ జిల్లా కలెక్టర్, వీరపాండ్యన్ః కర్నూలు జిల్లా కలెక్టర్, నారాయణ్ భరత్ గుప్తాః త్తూరు జిల్లా కలెక్టర్.

# ఆకలి, అవినీతి లేని సమాజం కావాలి

ప్రముఖులు దర్శనానికి రావాలని, తద్వారా సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. తాను రాజకీయాల్లో లేనని, భవిష్యత్తులోనూ ఆ ఆలోచన లేదని స్పష్టం చేశారు. అసమానతలు. .ఘర్షణలు లేని సమాజం కావాలని కోరుకుంటున్నానని చెప్పారు. దేశానికి సేవ చేసుకునే శక్తి ఇవ్వాలని, దైవ దర్శనం, సాహిత్యం, సత్సంగంతో ఆ శక్తి వస్తుందని విశ్వసిస్తున్నట్టు వెంకయ్యనాయుడు చెప్పారు.

సాధారణ భక్తులతో కలిసి భోజనం

శ్రీవారి భక్తులకు తితిదే అందిస్తున్న భోజనం మంచి రుచి, నాణ్యతతో ఉందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అక్కడి అధికారులను ప్రశంసించారు. తిరుమలలోని వెంగమాంబ అన్నప్రసాద భవనంలో మధ్యాహ్నం సాధారణ భక్తులతో కలిసి సామూహిక భోజనం చేశారు. అంతకుముందు వెంకయ్య కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# మేడిగెడ్డ పనుల పరిశీలనః కేసీఆర్

ఉదయం జగిత్యాల జిల్లా రాంపూర్ చేరుకున్న ఆయన ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకం పంప్‌హౌస్‌ను పరిశీలించారు. పనుల పురోగతిపై నవయుగ ఛైర్మన్ సి.విశ్వేశ్వరరావుతో సీఎం మాట్లాడారు. అనంతరం మేడిగడ్డ చేరుకుని వ్యూ పాయింట్ నుంచి బ్యారేజీ పనులను పరిశీలించారు. పెండింగ్ పనుల పూర్తికి అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్యారేజి పనులను దాదాపు 90శాతం వరకు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలంటి మేడిగడ్డ బ్యారేజి పనులను రెండు వారాల వ్యవధిలో సీఎం పరిశీలించడం ఇది రెండో సారి. ఈ వర్షాకాలంలో కాళేశ్వరం నీటిని ఎత్తిపోయాలనే లక్ష్యంతో ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టిస్తున్నారు. సీఎంతో పాటు కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఇరిగేషన్ ఉన్నతాధికారులు ఉన్నారు. అధికారులతో సమీక్ష అనంతరం మధ్యాహ్నం 12.35 గంటలకు సీఎం.. అక్కణ్నుంచి బయల్దేరి బేగంపేట విమానాశ్రయానికి, అటు తర్వాత నేరుగా ప్రగతిభవన్‌కు చేరుకుంటారు.

## పార్టీ పరాజయంపై
# తెదేపా ముఖ్యనేతలతో చంద్రబాబు భేటీ!

అమరావతి: పార్టీ ముఖ్య నేతలతో తెదేపా అధినేత చంద్రబాబు భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై నేతలతో చర్చిస్తున్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో పార్టీ ఘోర పరాజయంపాలైన నేపథ్యంలో క్షేత్రస్థాయి నుంచి పార్టీని ఎలా ప్రక్షాళన చేయాలి? నూతన నాయకత్వాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలి? ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై చర్చిస్తున్నట్టు సమాచారం. ఈ నెల 7 నుంచి చంద్రబాబు కొద్ది రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్లానున్నారు. ఈలోగా పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ భేటీకి పార్టీ సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, చినరాజప్ప, కళా వెంకట్రావు, సోమిరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు గల్లా జయదేవ్, కేశినేని నాని హాజరయ్యారు.

## ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెబుతున్నా: వాద్రా

న్యూదిల్లీ: లండన్‌లో 1.9 మిలియన్ పౌండ్ల విలువైన ఆస్తుల కొనుగోలు వ్యవహారంలో అక్రమ నగదు చలామణి ఆరోపణలతో పాటు రాజస్థాన్‌లోని బికానేర్, దిల్లీలోని ఆస్తుల విషయంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. సోమవారం ఆయనకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేయడంతో మంగళవారం ఆయన విచారణకు హాజరయ్యారు. ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యేందుకు వెళ్లే ముందు ఫేస్‌బుక్‌లో ఓ పోస్ట్ చేసి, తన బాధను చెప్పుకున్నారు. నేను 13వ సారి విచారణకు హాజరవుతున్నాను. ఈడీ ఎదుట మొత్తం 80 గంటలు గడిపాను. అనేక ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్నాను.

# సీసీఎస్ పోలీసుల ఎదుట రవిప్రకాశ్!

హైదరాబాద్: టీవీ 9 మాజీ సీఈవో రవిప్రకాశ్ ఎట్టకేలకు సైబరాబాద్ సీసీఎస్ పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. నకిలీ పత్రాలు, ఫోర్జరీ పత్రాలు సృష్టించారని ఆరోపిస్తూ అలంద మీడియా ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదైంది. 41ఏ సీఆర్పీసీ కింద విచారణకు హాజరు కావాలని ఇది వరకే ఆయనకు సైబరాబాద్ పోలీసులు నోటీసులు జారీచేసినా హాజరుకాలేదు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించగా.. ఉపశమనం లభించలేదు. దీంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. అక్కడా ఆయనకు ఎలాంటి ఉపశమనం ఇవ్వలేమని సర్వోన్నత న్యాయస్థానం కూడా తేల్చి చెప్పింది.

ముందస్తు బెయిల్ విషయాన్ని హైకోర్టే తేల్చాల్సి ఉందని.. అక్కడికే వెళ్లాలని సుప్రీంకోర్టు ఆయనకు సూచించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌లో మెరిట్ ఆధారంగా ఈనెల 10న విచారణ చేపట్టి తగిన ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టుకు సూచించింది. ముందస్తు బెయిల్ ఇవ్వాలా లేక తిరస్కరించాలా అనేది హైకోర్టు నిర్ణయిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. రవిప్రకాశ్ విచారణకు హాజరుకావడం లేదన్న తెలంగాణ ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం 41(ఏ) నోటీసు కింద తప్పకుండా విచారణకు హాజరు కావాలని పేర్కొంది. అలాగే విచారణకు వచ్చిన వెంటనే అరెస్టు చేయకూడదని, ఒకవేళ అరెస్టు చేయాలనుకుంటే 48 గంటల ముందు రవిప్రకాశ్‌కు నోటీసులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రవిప్రకాశ్ మంగళవారం సీసీఎస్ పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు.

## ఓఐసీ తీరుపై భారత్ మండిపాటు
### కశ్మీర్ కేవలం భారత్ అంతర్గత అంశం

దిల్లీ: ప్రపంచంలోని 57 ముస్లిం దేశాలకు ప్రాతినిధ్యం వహించే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసీ) కశ్మీర్‌కు ప్రత్యేక రాయబారిని నియమించడంపై భారత్ మండిపడింది. కశ్మీర్ వివాదం పూర్తిగా అంతర్గత అంశమని దీనిపై మూడో వ్యక్తి జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయంలో ఓఐసీ కలగజేసుకోవాల్సిన అవసరం లేదని హెచ్చరించింది. మక్కాలో మే 31, 2019న జరగిన 14వ ఓఐసీ సమావేశంలో భారత అంతర్గత విషయాల్ని ప్రస్తావించడం ఏమాత్రం అంగీకారయోగ్యం కాదు అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని మరోసారి పునరుద్ఘాటించారు. ఈ సమావేశానికి పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కూడా హాజరయ్యారు.

రెండు నెలల క్రితం జరిగిన ఓఐసీ సభ్య దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి భారత్ నుంచి సుష్మా స్వరాజ్ విదేశాంగమంత్రి హోదాలో గౌరవ అతిథిగా హాజరైన విషయం తెలిసిందే. సమావేశంలో పాల్గొని ప్రసంగించిన ఆమె పరోక్షంగా కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. భారత భూభాగంలో కశ్మీర్ అంతర్భాగమని అక్కడ శత్రుమూకలు హింసను ప్రోత్సహిస్తున్నాయని పాకిస్థాన్ పేరు ప్రస్తావించుకుండానే ఉగ్రవాద సమస్యను లేవనెత్తారు. అయినా ఓఐసీ తీరులో మార్పు లేకపోవడం గమనార్హం. గతంలోనూ అనేక సార్లు కశ్మీర్ అంశంపై ఓఐసీ పాక్ వాదనను సమర్థిస్తూ వస్తోంది.

# విజయభాను సంపాదకీయం

## బెడిసికొట్టిన త్రిభాషా సూత్రం

దేశమంతటా పాఠశాలల్లో హిందీ బోధనను తప్పనిసరి చేయడానికి కేంద్రం చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. జాతీయ విద్యావిధానం ముసాయిదాలో హిందీయేతర రాష్ట్రాలలో కూడా హిం దీని నేర్పాలని పేర్కొనడంతో తమిళనాడులో తీవ్ర అలజడి చెలరేగింది. కర్ణాటక నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమైంది. కేరళ రాజకీయ ప్రముఖుడు శశిథరూర్ త్రిభాషా సూత్రం అమలులో ని వివక్షను ట్విటర్ ద్వారా ఎండగట్టారు. ఆయన త్రిభాషా విధానాన్ని సమర్థిస్తూనే హిందీ రాష్ట్రాలలో దక్షిణాది భాషలను నేర్పడం లేదనేది ఎత్తిచూపారు. వ్యతిరేకత తీవ్రమవుతుండటంతో కేంద్రం వెంటనే నష్టనివారణ చర్యలను చేపట్టింది. దక్షిణాదికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల చేత అనునయ ప్రకటనలు ఇప్పించింది. జాతీయ విద్యావిధానం ముసాయిదాలో మార్పులు చేసింది. హిందీని తప్పనిసరి చేసే పదాలను తొలిగించింది. అయితే త్రిభాషా విధానాన్ని మాత్రం మార్చలేదు. తమిళనాడులో ద్విభాషా విధానమే అమలులో ఉన్నది. తమిళనా డు ప్రజలను శాంతపరుచడానికి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఇచ్చిన ట్వీట్ గమనార్హమైనది. కేంద్ర మానవ వనరులకు సమర్పించినది జాతీయ విద్యావిధాన ముసాయిదా మాత్ర మే. ప్రజల అభిప్రాయాలను స్వీకరిస్తాం. రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదిస్తాం. ఆ తర్వాతనే ముసాయిదాకు తుదిరూపం ఇస్తాం అని జైశంకర్ వివరించారు. ఈ ప్రజాస్వామిక విధానానికి కేంద్ర కట్టుబడి ఉంటే బాగుంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలోనే అనుసరించిన భాషా విధానం ఎంతో వివాదాస్పదమైంది. తమిళనాడులో ఆత్మాహుతులు కూడా జరిగాయి. ఇదంతా తెలిసి కూడా కేంద్రం మళ్ళా అదే తప్పు చేయకపోవలసింది. విద్యారంగాన్ని ప్రైవేటీకరించడమే కొత్త విద్యా విధాన లక్ష్యమై పోకూడదు. ఆధునిక సమాజ అవసరాలకు అనుగుణంగా నిపుణులను తయారు చేయడం అవసరమే. అంతకుమించి దేశ నిర్మాణం, మూర్తిమత్వ వికాసంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థకు అనుగుణమైన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడం కూడా మన విద్యా విధాన ప్రధానాంశాలలో ఒకటై ఉండాలె. జాతీయ విద్యావిధానం ముసాయిదాలోని హిందీ బోధనను నిర్బంధం చేయాలనే ప్రతిపాదన యథాలాపంగా వచ్చి చేరింది కాదు. హిందీ, హిందు అంటూ భారతీయ సమాజాన్నంతా ఏకరూపంగా మార్చాలనే సంఘపరివార్ భావజాలానికి అనుగుణంగానే బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న భాషావిధానం ఉన్నది. బీజేపీ ప్రభు త్వం మొదటి పర్యాయం పాలనలో హిందీని దేశభాష స్థాయికి తీర్చిదిద్దే ప్రయత్నాలను ఏ మాత్రం చేయలేదు. శాస్త్రసాంకేతికాది రంగాల లో పూర్తిగా ఇంగ్లిషుకు ప్రత్యామ్నాయంగా రూపొందించడం సాధ్యం కాదు. కానీ కనీసం సొంతంగా నిలబడే స్థితిలో కూడా లేదు. హిం దీ రాష్ట్రాలుగా చెబుతున్న కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో ఇతర భాషల పట్ల అణిచివేత సాగుతున్న ది. హిందీ భాషాభివృద్ధి కాకుండా హిందీ పేర ఆధిపత్యం చేయడానికి ప్రయత్నం సాగుతున్న ది. అందువల్లనే హిందీయేతర ప్రాంతాలలో వ్యతిరేకత వస్తున్నది. 1960 దశకంలో ఇంగ్లిష్‌ను వెంటనే రద్దు చేయాలంటూ గొడవలు చేసిన హిందీ భాషా వాదులు తమ భాషాభివృద్ధికి పాటపడ్డదేమీ లేదు. త్రిభాషా సూత్రం ప్రకారమే, ఉత్తరాది రాష్ట్రాలలోని విద్యార్థులకు దక్షిణాది భాషలు బోధించే కార్యక్రమాన్ని చేపట్టారా అంటే అదీ లేదు. ఇక దేశ సమైక్యత గురిం చి మాట్లాడే అర్హత వారికెక్కడిది? దేశ సమైక్యత ఒకే భాష దేశమంతటా రుద్దడం వల్ల రాదు. అన్ని భాషలను, మతాలను, సంస్కృతులను సమానంగా గౌరవించడం వల్లనే సాధ్యం. హిం దీని రుద్దడానికి సాగుతున్న ప్రయత్నాలలో రెండు కోణాలు ఉన్నాయి. ఒకటి సమాఖ్యవాదాని కి వ్యతిరేకంగా కేంద్రీకృత శక్తులను బలోపేతం చేసే కుట్ర. రెండవది- ప్రజాస్వామ్యాన్ని గౌరవించకుండా ఆధిపత్య సంస్కృతిని నెలకొల్పడం. ఈ రెండు విధానాలను దేశ ప్రజలు అంగీకరించరు. భాషా విధానం విషయంలో బహుళత్వాన్ని కాపాడుకోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉం డటం సంతోషకరం. అయితే జాతీయ విద్యావిధానంపై కూడా ఇదేస్థాయిలో దేశవ్యాప్తంగా చర్చ సాగితే బాగుంటుంది. హిందీ అంశం మూలంగా ఈ చర్చ పక్కకు పోకూడదు. ఈ చర్చ ముసాయిదాకే పరిమితం కాకుండా పాఠశాల స్థాయిలోని అన్ని అంశాలపైనా దృష్టి సారించేంత విస్తృతి కలిగి ఉండాలె. భారీ ఎత్తున విదేశీ కార్పొరేట్ సంస్థలు ప్రవేశిస్తుండటం, భారత్ ఆర్థిక శక్తిగా ఎదుగుతుండటం, ఆధునిక పరిశ్రమల అవసరాల రీత్యా చదువుకున్న నైపుణ్యం గల కార్మికుల అవసరం ఏర్పడటం మొదలైన అనేక అంశాలు మన విద్యా విధానాన్ని నిర్దేశిస్తున్నాయి. విద్యా హక్కు ప్రధానాశంగా మారిపోయింది. అయితే విద్య బోధనను మానవ వనరులను తయారుచేయడమనే సంకుచిత లక్ష్యానికి పరిమితం చేయకూడదు.

# ఎన్నికల ఖర్చు ఈనెల 11 నాటికి చూపించండి - డిఆర్‌ఓ వెంకటరావు

విజయనగరం:సాధారణ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు నామినేషన్ వేసిన దగ్గర నుండి ఫలితాలు ప్రకటించేవరకు అయిన ఖర్చును ఓచర్ల వారీగా బిల్లులతో సహా ఈ నెల 11 వ తేదీలోగా సమర్పించాలని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు తెలిపారు. మంగళవారం విజయనగరం పార్లమెంటు, శాసనసభా నియోజక వర్గాలకు పోటీచేసిన అభ్యర్థుల తరపున ఏజంట్లుగా వచ్చిన వారితో సమావేశం నిర్వహించారు. నామినేషన్ నుంచి అభ్యర్థి ఖరుచ్చు రోజు వారీగా , ఐటమ్, బిల్లు, ఓచర్‌లతో సహా జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటికి సమర్పించాలని తెలిపారు. ఈనెల 14వ తేదీ తర్వాత ఎక్స్‌పెండీచర్ అబ్జర్‌వర్ వచ్చి వాటిని పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.

వారు సంతృప్తి చెందిన తర్వాత ఎన్నికల సంఘానికి వాటిని సమర్పిస్తారని తెలిపారు. ఎన్నికల్లో అయిన వ్యయం నాలుగు భాగాలుగా 9 షెడ్యూల్‌లో సవివరంగా సమర్పించాలని సూచించారు. అభ్యర్థులు బిల్లులు, ఓచర్లు ఇచ్చేటప్పుడు విధిగా సంతకం చేయాలని, నియోజకవర్గాల వారీగా వ్యయపరిశీలకులు నిర్వహించిన షాడో అబంజర్వర్‌తో సరిచూసి హెచ్చుతగ్గులు ఉంటే అభ్యర్థులకు తెలియజేయడం జరుగుతుందని దాని ప్రకారం తుది వ్యయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.

ఉదయం పార్వతీపురం, కురుపాం, సాలూరు, బొబ్బిలి, ఎస్.కోట శాసనసభ నియోజకవర్గాల మధ్యాహ్నం విజయ నగరం పార్లమెంటు పరిధిలోని నెల్లిమర్ల, చీపురుపల్లి, గజపతినగరం, అసంబ్లీ అభ్యర్థులు లేదా వారి తరపున హాజరైన ఏజంట్లకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయపర్యవేక్షణ అధికారి అప్పలనాయుడు, వివిధ నియోజకవర్గాల అకౌంటింగ్ బృంద సభ్యులు, పోటీచేసిన అభ్యర్థులు, ఏజంట్లు తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్మీ మరో ఆపరేషన్

## టాప్ 10 ఉగ్రవాదుల జాబితా సిద్ధం చిక్కితే పట్టుకుంటారు.. లేకపోతే కాల్చిపారేస్తారట



న్యూఢిల్లీ: హిజ్బుల్ ముజాహిదీన్ అగ్ర కమాండర్ రియాజ్ అహ్మద్ నైకూ సహా జమ్ముకశ్మీర్‌లో ఉంటోన్న 10 మంది మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాను భద్రతా ఏజెన్సీలు సిద్ధం చేసుకున్నాయి. వారిని హతమార్చేందుకు లేదా అదుపులోకి తీసుకొనేందుకు త్వరలోనే బలగాలు ఆపరేషన్ ప్రారంభించనున్నాయి. నిఘా సంస్థలు, పారామిలిటరీ బలగాలు, ఆర్మీ, జమ్ముకశ్మీర్ పోలీసులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ 10 మంది ఉగ్రవాదుల జాబితాను సిద్ధం చేశారు. వీరంతా జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తూ పలు జిల్లాలకు కమాండర్‌లుగా వ్యవహరిస్తున్నారు. కశ్మీరు లోయలో హిజ్బుల్ ముజాహిదీన్ అగ్ర కమాండర్‌గా ఉంటోన్న నైకూ.. ఈ ప్రాంతంలో ఘర్షణపూరిత చర్యలను ప్రోత్సహిస్తున్నాడు. అతడి చర్యలకు భద్రతా బలగాలతో పాటు పౌరులు బాధితులవుతున్నారు.

భద్రతా ఏజెన్సీలు సిద్ధం చేసిన టాప్-10 ఉగ్రవాదుల జాబితాలో లష్కర్ ఎ తోయిబా షోపియాన్ జిల్లా కమాండర్ వసీమ్ అహ్మద్ అలియాస్ ఒసామా, హిజ్బుల్ ముజాహిదీన్ అనంతనాగ్ జిల్లా కమాండర్ అష్రఫ్ ఖాన్, బారాముల్లా జిల్లా కమాండర్ మెహ్రాజ్ ఉద్ దిన్, శ్రీనగర్ ఉగ్రవాద ఆపరేటర్ సైఫుల్లా మిర్ అలియాస్ డాక్టర్ సైఫ్, పుల్వామా జిల్లా కమాండర్ అర్షద్ ఉల్ హక్ ఉన్నారు.

వీరితో పాటు కశ్మీర్‌లోయలో జైష్ ఎ మహ్మద్ చీఫ్ ఆపరేషనల్ కమాండర్, పాక్‌కు చెందిన్ హఫీజ్ ఉమర్, ఉత్తర కశ్మీర్ విభాగ కమాండర్ అల్ బద్ర్ జావెద్ మట్టూ, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది అజాజ్ అహ్మద్ మాలిక్, జేఈఎం ఉగ్రవాది జాహిద్ షైక్ ఉమీర్ ఈ జాబితాలో ఉన్నారు. ఈ ఉగ్రవాదులే లక్ష్యంగా త్వరలోనే ఆపరేషన్ మొదలవుతుందని అధికారులు తెలిపారు.

# కర్ణాటకలో జేడీఎస్‌కు షాక్!



బెంగళూరు: జనతాదళ్ సెక్యులర్(జేడీఎస్) పార్టీ కర్ణాటక అధ్యక్షుడు హెచ్.విశ్వనాథ్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయానికి బాధ్యత వహిస్తూ తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన మంగళవారం వెల్లడించారు. కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చడానికి భాజపా యత్నిస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్-జేడీఎస్ మధ్య కూడా సఖ్యత లేనట్లు ఊహాగానాలు వస్తున్నాయి. పలు సందర్భాల్లో ఇరు పార్టీలకు చెందిన నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం గమనించాం. ఈ పరిణామాల నేపథ్యంలో విశ్వనాథ్ నిర్ణయం పార్టీని కలవరపెట్టే అంశమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అయితే గతకొంత కాలంగా పార్టీలో తనకు ప్రాధాన్యం తగ్గిపోయిందని.. కీలక నిర్ణయాల్లో తనను కలుపుకొని పోవడం లేదని విశ్వనాథ్ అసంతృప్తిగా ఉన్నట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం. అలాగే ఇటీవల కూటమి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న సిద్ధరామయ్య తన విధుల్ని సరిగా నిర్వర్తించడం లేదంటూ బహిరంగ విమర్శలు కూడా చేశారు.

దీంతో పార్టీ కీలక నేతలు కుమారస్వామి, దేవెగౌడ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో విశ్వనాథ్ రాజీనామా ప్రాధాన్యం సంతరించుకుంది.

# కవి సమయం

## శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోండ్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : విదియ ప.1.18; ఆర్ద్ర రా.11.36; ఉ.వ.8.30ల 10.02.

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విష యంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తినిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవ హారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిథునం** :స్త్రీలకు, గృహ వాతా వరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసుకుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథ కాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరు ద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తల పెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలు చేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తి కాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారు లకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయులకు పనిభారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టు బడులకు అనుకూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు.

# శ్రీరామదూత శిరసా: నమామి:



అంజనేయస్వామి చరిత్ర చదివిన వారికి బ్రహ్మ చర్య వ్రతపాలన, శీలరక్షణ, బలబుద్ధుల వికాసము శ్రీరామ చంద్రులవారియెడల భక్తి పూర్వకమైన దాస్య భావము మెదలైన మహత్తర గుణోపదేశము లభిస్తాయి. తనని ప్రార్థించిన భక్తులకు వెల్లప్పుడూ సంరక్షిస్తుంటాడు. ఆస్వామి ,భూత, ప్రేత రాక్షసాదులు ఆ స్వామినామాన్ని ఉచ్చరించినంత మాత్రమే పారిపోతాయి.

స్మరణ చేస్తేనే చాలు, అనారోగ్యం కుదుటపడుతుంది. మానసిక దౌర్భగ్య సంఘర్షణలో ఆస్వామి సహకారం లభిస్తుంది. ఆయనవల్ల తులసీదాసుకు రామదర్శనం లభిస్తుంది. ఆయన్ని ధ్యానిస్తే అలౌకికమైన సిద్ధులు లభిస్తాయి. ఆ స్వామి బాలబ్రహ్మచారి ఆయన పరాక్రమం ఆమోఘం.

అందుకే శ్రీ రామచంద్రుడు హనుమంతుని యశస్సు గురించి చెబుతూ, "యుద్ధంలో ఆంజనేయుడు చూపించన పరాక్రమాన్ని యముడు ఇంద్రుడు కుబేరుడు ఇతర లోకపాలకులెవరూ చూపలేరు. అన్నాడు.శ్రీ రామచంద్రునికి గెలుపు లభించడంలో హనుమంతుని వంటి నిష్కాను పరాక్రమవంతుడి పాత్ర ఎంతోవుంది. హనుమంతుడు ఒక్కడు జీవించేవుంటే చాలు మనసంతా లేకుంటేనేం శ్రీరాముడికి తప్పక జయం లభిస్తుంది. అని యుద్ధకాండలో అంటాడు. జాంబవంతుడు, ఆయనలో వుండే శ్రీరామభక్తి కారణంగానే ఆంజనేయుని స్మరణ అమోఘమైన ఫలాన్ని సాధిస్తుంది. జీవితంలో సమస్యలెదురై క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు కార్యసాధనకై భక్తులు శ్రీరామసమమేతుడైనా ఆ రామభక్తుని స్మరిస్తే చాలు, భక్తజనవ శంకరుడైన హనుమంతుడు వెంటనే వారి కోరికలు తీరుస్తాడు.శ్రీరామ నామాన్ని ఆంజనేయుడు తన జీవిత సర్వస్వంగా భావించాడు. హనుమంతుడు నలుడు, నీలుడు మెదలైన వానర వీరులకు శ్రీరామనామాన్ని ఉపదేశిస్తూ "త్రాసులోని ఒక పల్లెంలో సప్తసప్త మహామంత్రాలన్ను సాధనా ఫలాలను ఉంచి, అనంత కోటి జ్ఞాన ధ్యానాది రెండవపల్లెంలో కేవలం శ్రీ రామనామాన్ని ఉంచితేచాలు అవన్ని కలిసినా సరితూగవు"అంటాడు.

## సంకీర్తన

శ్రీరామనామాన్ని జపించేవారిపట్ల ఆంజనేయస్వామి తప్పక ప్రసన్నుడై వుంటాడు. అటువంటి వారిపట్ల వారికి తనుకల్ప వృక్షమై సమస్త కోరికలను తప్పక తీరుస్తాడు.

"సమస్తరోగాములకు ఒకే ఒక దివ్యౌషథం కలదు. ఆదియే భగవన్నామం"

మనో నియంత్రణ ముఖ్యంఆధ్యాత్మిక అనేది ఎవరో అందిస్తే వచ్చేదికాదు.ఇతరులు ఎవరైనా ఒక మార్గం చూపగలరే గాని ఆ మార్గంలో గమ్యం చేరేందుకు మనబదులు నడవరు. మన అడుగులతో మనం నవాల్సిందే.ఒకరి బదులుద మరొకరు పరీక్ష రాయడం నేరమని విద్యార్థులకు తెలుసు. అదే విధంగా ఒకరికిబదులు మరోకరు ధ్యానం చేసినా ఫలిత ముండదు. ఆధ్యాత్మీక చింతనకు ముఖ్యం కోరికల నుండి మనసును దూరం చేయడం అని పెద్దలు చెబుతారు. నిజమే, పదునుపోయిన కత్తి పండును కోసేందుకు పనికిరానట్టే, అనవసరపు ఆర్షణలకు అల్లుకుపోయిన మనసు మంచి వైపు మళ్ళలేదు.కోరికల భౌతిక సుఖాలు, ఆకర్షణల నుండి మెదుడును,

మనసును దూరం చేసినప్పడే అది ఆధ్యాత్మిక మార్గాన్ని గ్రహించ గలుగుతుంది. ఆలోచనలకు వేసిన మసకను తొలగించుకోవాలి. అలా తొలగించగలగినదే మననకు తొలగించుకోవాలి.

అలా తొలగించినదే ధ్యానం. ఆ ధ్యానంలో వున్న విశేషాన్ని తెలుసుకుంటే ఇక మిగిలిన ఆడ్డంకులన్నీ వాటంతట అవే తొలగిపోతాయి.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ప్రపంచ పర్యావరణ దినోత్సవము

విశాఖపట్నం : వాతావరణ కాలుష్యంలో ఒక ముఖ్యమైన భాగము వాహనముల కాలుష్యం పెరిగే విశాఖపట్నం సిటీలో రోజు రోజుకు వ్యక్తిగత వాహనములు సంఖ్య పెరుగుతున్నందున ప్రతి ఒక్కరూ వాహన కాలుష్యం గురించి శ్రద్ధ వహించాలి. మనం మన శరీరానికి ఏ విధంగానైతే ఆవర్తకగాపరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని ధృవీకరించుకుంటామో అలాగే మన వాహనమునకు కూడా ఎప్పటికప్పుడు సర్వీసింగులు చేయించుకుంటుండాలి. జిల్లాలో దాదాపు 12 లక్షల వ్యక్తిగత వాహనములు మరొక 2 లక్షల రవాణా వాహనములు తిరుగుతున్నాయి. ఈ వాహనాలలో చాలా వాహనాలు 90శాతం పెట్రోల్ వాహనాలైనప్పటికి రెగ్యులర్‌గా సర్వీసింగ్ చేయించకపోతే కాలుష్యం వెదజల్లే అవకాశం ఉన్నది.

వాహన సంఖ్యను పరిమితం చేసేందుకు ప్రభుత్వం ఏ వ్యక్తి అయిన రెండవ వాహనములు కలిగి ఉన్న అధికంగా 2శాతం జీవితపన్ను విధిస్తున్నాము. అలాగే 15 ఏళ్ళు పై బడిన వ్యక్తిగత వాహనములకు మరియు 7 ఏళ్ళు పై బడిన రవాణా వాహనములకు గ్రీన్‌టాక్స్ విధిస్తున్నాము.

వాహన కాలుష్యం తగ్గించే భాగంగా ప్రభుత్వం ఎలక్ట్రికల్ వాహనములను కొనేవారికి రిజిస్ట్రేషన్ రుసుము, పన్ను మొదలగునవి మినహాయింపు ఇవ్వడం జరిగింది. 15 సంవత్స రములు పైబడిన స్కూలు, కాలేజీ బస్సులను పూర్తిగా నిషేధిం చడం జరిగింది. విశాఖపట్నం జిల్లాలో సిఎన్‌జి తెప్పించేందుకు ఉత్తరా ప్రత్యుత్తరములు రాయుట జరుపు తున్నాము. జిల్లాలో ఉన్న 105 కాలుష్య తనిఖీ కేంరదములను ఎప్పటికప్పుడు తనిఖీ లను నిర్వహించి అవసరమైన చోట చర్యలు తీసుకుంటు న్నాము. కాలుష్య ధృవీకరణ పత్రములు లేని వాహనములను ఎక్కడికక్కడ కేసులు రాయడం జరుగుతుంది. గత మూడు సంవత్సరములలో 6046 కేసులు రాసి 44.52 లక్షలు అపరాధ రసుము వసూలు చేయడం జరిగింది. అధిక లోడుతో వెళ్ళు రవాణా వాహనములపై కూడా కేసులు రాయడం జరుగుతంది. గత సంవత్సరములలో 7618 కేసులు రాసి 11.01 కోట్లు అపరాధ రుసుము వసూలు చేయడం జరిగింది. వాహన యజమాను లందరూ అధీకృత సర్వీసింగు స్టేషనులలో మాత్రమే వాహనముల సర్వీసింగులు చేయించుకోవాలని కోరుచున్నాము. వాహన సర్వీ సింగులు చేసుకొనేటప్పుడు సరైన స్పేర్ పార్ట్స్ లుబ్రికేంట్స్ వాడు తున్నది లేనిది గమనించమని కోరుచున్నాము. పెట్రోల్ మరియు డీజిల్ ఎక్కడా కల్తి కాకుండా చూసుకోవలెను. కిరోసిన్ లాంటివి కలిపి వాడడం తగదు. ప్రతిరోజు వాహనం శుభ్రం చేసు కోవాలి. వాహనాన్ని కనీసం 2నెలలకొకసారి సర్వీసింగు చేసు కోవాలి. సిగ్నల్ వద్ద ఆగవలసి వచ్చినప్పుడు ఇంజన్ ఆపుదల చేయ డం వల్ల ఆ ప్రాంతంలో కాలుష్యం తగ్గించడానికి అవకాశం వుంటుంది. పై విషయములన్ని కూడా గమనించి వాహన కాలుష్యం తగ్గించేదానికి దోహదపడమని ఉప రవాణా కమిషనర్ కోరారు.

# సింహగిరిపై నేడు విత్తనాల పండగ



సింహాచలం : సింహగిరిపై ప్రపంచ పర్యావరణ దినోత్సవము సంధర్భంగా విత్తనాల పండగ నేడు చేపట నున్నారు పచ్చని పర్యావరణముతో పాటు జీవవైవిధ్యం పునరుద్ధరించాలన్న లక్ష్యంతో సింహచలం కొండపై కొండవాలు ప్రాంతాల్లో సీడు బాల్స్ (విత్తనాల బంతులు) వెదజల్లి సింహగిరిపై అడవులు పెంపకానికి శ్రీ వరహా లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం అధి కారుల సహ కారంతో - సంకల్ప కళా గ్రామం, ఎకో ఫ్రెండ్స్ నర్సరీ మరియు రైతుమిత్ర గ్రూపు సభ్యులు అందరం కలసి ప్రతీ యేడు ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నారు

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని శ్రీ వరహా లక్ష్మీన ృసింహ స్వామి వారి దేవస్థానం కార్య నిర్వాహక అధికారి శ్రీరామచంద్రమోహన్ వారి పర్య వేక్షణలో ఆవుపేడతో తయారు చేసిన విత్తన బంతులులను (సీడ్ బాల్ (బ్రాడ్ కాస్టింగ్) జల్లే కార్యక్రమం నిర్వహింహనున్నారు కనుక ఉత్సాహం ఉన్న పెద్దలు, పిల్లలు, పర్యావరణ ప్రేమికుల కులందరూ సింహచలం కొండపై గల రిసెప్షన్ సెంటర్ కు జూన్ 5వ తారీకు ఉదయం 7.00 గంటలకు హాజరు కావలెను. ఉదయం 7.00 గం నుండి 8.00 గంటల వరకు సింహాచలం కొండపై ప్లాస్టిక్ వ్యర్ధాలు ఏరివేత కార్యక్రమం 8.00 గం నుండి సీడ్ బాల్స్ ( విత్తన బంతులు ) సింహచలం కొండపై కొండవాలు ప్రాంతాల్లో వెదజల్లే కార్యక్రమం జరుగునుఅని దేవస్థానం అధికారులు రైతుమిత్ర ఎకో మిత్రా నర్సరీ సభ్యులు తెలియజేశారు.

# చెరువులు సందర్శించిన అధికారులు



భీమునిపట్నం : చెరువు ఆదారిత మత్స్య ఉత్పాదకతను పెంచుటకు గాను జిల్లా మత్స్యశాఖప్రపంచ బ్యాంకు సౌజన్యంతో ప్రణాళికలను రూపొందించినది ఇందులో భాగంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ సమగ్ర నీటిపారుదల మరియు వ్యవసాయ పరివర్తన సంస్థ మరియు ప్రపంచ బ్యాంకు కు చెందిన నిపుణులు ఇల్లమ్మ దేవి చెరువు భీమిలి మండలం దాకమర్రి ,నూకాంబిక చెరువు పద్మనాభం మండలం పొట్నూరు చెరువులను సందర్శించారు అనంతరం స్థానిక మత్స్యకార సహకార సంఘం సభ్యులతో కలిసి చెరువుల అభివృద్ధి మరియు మత్స్యకారుల మత్స్యకార ఉత్పాదకత పెంచుట గూర్చి చర్చించారు.ఈ చెరువులలో కేప్టివ్ సీడ్ నర్సరీ ట్యాంకు లను ఏర్పాటు చేయుట చేపల మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగు పరచడానికి చర్యలు తీసుకోవడం,అలాగే భీమిలి మండలం కొత్తూరు లో గల ఆక్వా ల్యాబ్ లను సందర్శించారు ఆక్వా ల్యాబ్ లు మరింత బలోపేతం చేయుటకు తగు మౌళిక సదుపాయాలు కల్పనకు ప్రణాళికలు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్టిన్ ,ప్రపంచ బ్యాంక్ ఫిషరీస్ ఎక్స్ పర్ట్ రత్నమాచారి,ఫిషరీస్ కన్సల్ టెంట్ పి.లక్ష్మణ రావు, విశాఖపట్నం మత్స్య శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పి.శ్రీనివాసరావు,మత్స్య అభివ ృద్ధి అధికారి పి పద్మకుమార్ ఎం పి ఈ ఏ ఎం జే దేవి,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మంత్రి మల్లాడి

యానాం : యానాం నియోజకవర్గంలో రంజన్ పురస్క రించుకొని ముస్లిం సోదరులకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ముస్లిం సోదరులకు మంగళవారం సాయంత్రం విఫ్తార్ విందు ఇచ్చారు స్థానిక మసీదువీది లో గల మసీదులోని ఫెర్రీ రోడ్డు వెంకటరత్నం నగర్ లో గల మసీదులోని ఇచ్చారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు కొన్ని సంవత్సరాలుగా మంత్రి మల్లాడి రంజాన్ నెలలోని ఏదో ఒక రోజు ముస్లింలకు విఫ్తార్ విందును ఇస్తున్న విషయం విధితమే అదే విధంగా ఈ ఏడాది ఆయన అందుబాటులో లేకపోయినప్పటికీ ఈ విందును ఏర్పాటు చేయడం పట్ల పలువురు ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు ఈ విందు కార్యక్రమంలో ఎం ఏకే జిలాని, సిరాజుద్దీన్ ,భాష ,సయ్యద్, దూరాన్ని, కాలీసాళ , అబ్దుల్లా సాహుల్, గౌస్ ,రీజీనా, నిర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పండుగ



సింహాచలం : 72వ వార్డు పరిధి సింహాచలం విజినిగిరిపాలెం లో వేంచేసి యున్న గ్రామదేవత అయినటువంటి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పండుగ గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. పండుగ పురష్కరించుకొని ఉదయంనుండే విజినిగిరిపాలెం ఆలయానికి మహిళా భక్తులు భారీగా హాజరై అమ్మవారికి పసుపుకుంకుమలు ఫలపుష్పాలు సమ ర్పించి పూజలు జరిపారు పండగ సందర్భంగా లండ వెంకట్రావు మరియు పెద్దింటి బ్రదర్స్ ఆధ్వర్యంలో సుమారుగా రెండు వేల మందికి అన్నదానం కార్యక్రమం జరగగా ఈ కార్యక్రమమును అడవివరం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ కర్రీ అప్పలస్వామి వడ్డన చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్స్ రాజనాల సత్యరావు మజ్జి సూరిబాబు గణేష్ లండ వెంకటరావు, పట్నాల అప్పల నరసయ్య తదితరులు పాల్గొన్నారు అనంతరం సాయంత్రం అమ్మవారి అనువు ఉత్సవం పురవీధులవెంట అమ్మవారు పూజారి ఘటాలు రాగ భక్తులు అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించారు.

# నమ్మించి మోసం చేసిన యువకుడు అరెస్ట్

భీమునిపట్నం. యువతి ని పెళ్ళి చేసుకుంటానని చెప్పి మాయమాటలతో ప్రేమించి మోసం చేసిన యువకుడు ని అరెస్ట్ చేసినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. భీమిలి సి.ఐ ఎం.వెంకట నారాయణ ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి మండలం కాపులుప్పాడ గ్రామానికి చెందిన వేముల ఎల్లయ్య(23) అదే గ్రామానికి చెందిన 18ఏళ్ళ యువతిని ప్రేమించి,పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి శారీరకంగా దగ్గరయ్యాడు. ఆ తరువాత మొహం చాటేశాడు. దాంతో ఆమెకు అనుమానం వచ్చి పెళ్ళి చేసుకుందామని చెప్పినా నిరాకరిం చడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితు రాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందుతుని పై అత్యాచారం చేసినట్లు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సి.ఐ వెంకటనారాయణ తెలిపారు.

# రేపే అవంతీలో మెగా జాబ్ మేళా

భీమునిపట్నం : ఎపి ఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఉపాధి కార్యక్రమంలో భాగంగా పది,ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పిజి ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీయువకులకు ఈనెల 6న తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు అవంతి విద్యాసంస్థల చైర్మన్,భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ జాబ్ మేళా లో 40 కంపెనీలు పాల్గొంటాయని దీనిని అందరూ ఉప యోగించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్.ఎస్ వి గణేష్ , అవంతీ కళాశాల డైరెక్టర్లు ఎస్ వి ప్రసాద్, డాక్టర్ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు 19 నుంచి 30 ఏళ్ళ వయస్సు ఉన్న అభ్యర్థులు ఎ.పి.ఎస్.ఎస్.డి.సి. ఇన్ .వెబ్ సైటు నందు జాబ్ మేళా లో గాని విశాఖపట్టణం జాబ్ మేళా గాని ఈ నెల 6న ఆన్ లైన్ నందు నమోదు చేసుకుని,రిఫరెన్స్ తో అన్ని సర్టిఫికేట్ లు ఒరిజినల్, జెరాక్స్ లు 1 పాస్ పోర్ట్ ఫొటోతో ఆరోజు ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళా కు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 18004252422 నందు 9292553352,9010023033నంబర్లు సంప్రదించాలని కోరారు.

## సర్వే చేయండి: హద్దులు చూడండి - జె.సి.కె.వెంకటరమణారెడ్డి



విజయనగరం: జిల్లాలో అన్ సర్వేయ్డ్ భూములను గుర్తించి త్వరితగతిన సర్వే పూర్తిచేయాలని సంయుక్తకలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో సర్వే ,భూ రికార్డులు, అటవీశాఖలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సాలూరు, పాచిపెంట మండలాల్లో గల 18 గ్రామాలు మినహా సర్వే పూర్తి అయిందని ఆ 18 గ్రామాల్లో మూడు గ్రామాలు ఇటీవల సర్వే పూర్తిచేశామని మరో ఆరు గ్రామాలలో సర్వే పూర్తి అయినప్పటికీ అటవీ వాఖ హద్దులు గుర్తించనందున రెండుశాఖలు సంయుక్తంగా పరిశీలించి అటవీ హద్దులను స్థిరీకరించాలని ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన తొమ్మిదిగ్రామాల్లో గురువారం నుండి సర్వేప్రారంభించి రెండు నెలల్లో పూర్తిచేయాలని తెలిపారు. తద్వారా అర్హులైన గిరిజనులకు అటవీహక్కు పత్రాలను అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఎఫ్ఓ జి.లక్ష్మణ్, సర్వే అండ్ లేండ్ రికార్డుల సహాయ పథకసంచాలకులు డి.బి.డి.బి కుమార్, తదితర అటవీ అధికారులు, సర్వే శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సారా దాడులతో ముగ్గురు అరెస్టు

పెద్దాపురం : స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు జరిపి సారా విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ నాగభూషణం తెలిపారు. కాట్రావులపల్లికి చెందిన కాకరపల్లి రామ్‌కుమార్, మురారికి చెందిన పంపన గణేష్, కట్టమూరుకి చెందిన యర్రా విజయ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. ఆ దాడులలో 84 లీటర్ల సారా, సారా తయారీకి వినియోగించే 2200 లీటర్లు పుబిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు నాగభూషణం తెలిపారు.

## స్థానిక పోరుకు సన్నాహాలు

పెద్దాపురం : స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు రంగం సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలో జరుగనున్న పంచాయితీ ఎన్నికలకు గాను ఇప్పటికీ ఓటర్ల జాబితాను సిద్ధం చేసిన అధికారులు, ఎన్నికల ఏర్పాట్లు మరింత ముమ్మరం చేస్తున్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం ఎంపీడీవో పి.ఉమా మహేశ్వరరావు, డియల్‌పివో నర్సారావులు, మండలంలో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ పర్యటనలో బిసి ఓటర్లు పరిశీలన, పోలింగ్ బూత్‌ల నిర్వహణలపై వివరాలు సేకరించారు. ఏ సమయంలోనైనా నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణకు సిద్ధం కానున్నట్లు ఎంపీడీవో తెలిపారు. వీరివెంట ఉమామహేశ్వరరావు, సెలెట్ రాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

దావా నోటీసు

మహారాజశ్రీ విజయనగరం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.306/16

Between :
శ్రీమతి కోరాడ కుమారి వురఫ్ నరసయ్యమ్మ ...వాది
and :
శ్రీ బొమ్మి కొండబాబు (died) వగైరాలు ...ప్రతివాదులు
ప్రతివాదులు (D3) : శ్రీ బొమ్మి రాజేష్ S/o. లేటు కొండబాబు
C/o S.సతీష్‌కుమార్, D.No.8-13-1/A,
ఐనాక్సు థియేటర్ వెనుక, చిట్టి వెంకట రమణ
హాస్పిటల్ దరి, విజయనగరం
D4 : శ్రీ బొమ్మి బానోజీరావు S/o. లేటు కొండబాబు, rest-do-
D5 కుమారి బొమ్మి భాగ్య D/o లేటు కొండబాబు, rest-do-

పై నెంబరు దావాలో వాదిగారు మీపై పైకోర్టులో దావా పరిహారము కోరుతూ దావా వేసి యున్నారు. సదరు దావాలో మీ తరపున ఆక్షేపణలు యున్న యెడల యీ నోటీసు చూసిన వెంటనే, మీరు గాని మీ ఆర్డరు పొందిన వకీలు గారి ద్వారా గాని, పై కోర్టులో **తే:13-06-19దీన ఉ 10-30 ని॥** హాజరు అయి మీ తరుపు వాదన తెలియపర్చుకోవలెను. లేనిచో వాయిదా దినమున మీ పరోక్షమందు తీర్మానం చేయడమగునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

విజయనగరం
Dt 15-5-19

ఇట్లు
శ్రీ Ch.చంద్రశేఖర్
వాది తరపున అడ్వకేట్
విజయనగరం.

# ఉచిత యోగా శిక్షణా శిబిరం

భీమునిపట్నం : తగరపువలస లో 5వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాఉచిత యోగా శిక్షణా శిబిరం, యోగా చైతన్య సంస్థ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సంస్థ విభాగం సభ్యులు తెలిపారు. ఈ ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం ఈనెల 9నుంచి21వ తేదీవరకు స్థానిక శ్రీ లక్ష్మీ శ్రీనివాసా కళ్యాణమండపంలో ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకూ జరుగుతాదని తెలిపారు. మరిన్ని వివరాలకు 08933-228 222, 9440643531,9849541828,8332824349,9491333805,9052709398 నంబర్లు ను సంప్రదించాలని తెలిపారు.

## జగన్‌ని కలిసిన పుదుచ్చేరి మంత్రి మల్లాడి

యానాం: యానాం, నియాజకవర్గంలొ ఉన్న పలు సమస్యలతొ పాటు తూర్పుగోదావరి జిల్లాలోని పలు సమస్యలపై ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు సుమారు 25నిమిషాలు పాటు సమావేశంలో మాట్లాడారు ప్రదానంగా ఎమ్ఎస్ఎన్ చార్టీస్ భూముల వివాదం, అంతర్వేది ఆలయంలకు సంబంధించి ధర్మాకర్తల నియామకం అంశాలపై సమగ్రా విచారణ నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు మంత్రి మల్లాడి తెలిపారుచమురు సంస్థలు ద్వారా తూర్పుగోదావరి జిల్లాలోని 28వేల కుటుంబాలకు, యానాం లోని 6వేల మత్స్యకార కుటుంబాలకు రావలసిన నష్టపరిహారం ఇప్పించాలని కోరాన్నారు. ముఖ్యంగా గోదావరి లో ని యానాం, సరిహద్దుల్లో ఉన్న ఐలాండ్ భూముల విషయంలో జాయింట్ సర్వే నిర్వహించాలన్ని అదేవిధంగా యానాంకు ఆంధ్రప్రదేశ్ మీదుగా వచ్చే మద్యం అనుమతుల విషయంలో మదురై కోర్టు ఇచ్చిన తీర్పు ను ఆంధ్రప్రదేశ్ అధికారులు కోర్టు ఆదేశాలు పట్టించు కోవడంలేదని ఈ సమస్యలను పరిష్కరించాలని కోరాన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తక్షణమే పలువురు ఉన్నతాధికారులను పిలిపించి వాటిపై చర్చించారని సుమారు 25 నిమిషాలు బేటీ అయ్యారు... సీఎం జగన్ వ్యావహరించిన తీరుపై మంత్రి మల్లాడి ఆనందం వ్యక్తం చేశారు... సమస్యలు చెప్పినా వెంటనే స్పందించిన తొలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

## మహిళలకు పుష్టికర ఆహారం అందించాలి
### స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.పద్మావతి



విజయనగరం: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం , సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలకు పుష్టికర ఆహారం అందించాలని జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.పద్మావతి అన్నారు. జెడ్పీ అతిథి గృహంలో ప్రాంతీయ స్థాయి స్పిట్ గ్రూప్‌కు రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె జ్యోతిప్రజ్వలనంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తహీనత నివారణ, అనుబంధ పోషక ఆహారం, సమయానుసార మార్పు, పెంపుదల, శిశువులకు తల్లిపాలు ఇచ్చే ఆవశ్యకత తదితర అంశాలు ఆమె చర్చించారు. జిల్లా నుండి ముగ్గురు చొప్పున వచ్చిన విశాఖ, ఏలూరు రీజన్ల సిడిపిఓలు, ఎసి డిపిఓలకు ఆమె మహిళా ఆరోగ్యంపై వివరాలు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎస్.ఆర్.జి సభ్యులు జిల్లాలో మిగిలిన సిపిడిఓలకు శిక్షణ ఇస్తారు. అదేవిధంగా డిఆర్‌గ్రూపు సభ్యులు జిల్లాలో సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తారు.సూపర్‌వైజర్లు తమ సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్‌వాడి కార్యకర్తలు అందరికీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేర్ స్వచ్ఛంధ సేవా సంస్థ నుండి రిసోర్స్‌పర్సన్‌గా వచ్చిన ఇందిర, రోజారాణి, స్టేట్ కన్సల్‌టెంట్ సునీత, ఇతరస్టేట్ కన్సల్‌టెంట్లు, వరల్డ్ విజన్ ఎన్జీఓ పెరుమాళ్‌సంస్థ ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మ జాతర

పెద్దాపురం : మండలంలో గల కట్టమూరు గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభం అయినది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. వేకువజాము నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గంగ ఉత్సవాలు, కుంకుమ పూజలు, కోలాటాలు, వాయిద్యాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## జగన్‌కు స్వాగతం పలికేందుకు బయలుదేరిన పరవాడ వైసీపీ శ్రేణులు



పరవాడ:రాష్టముఖ్యమంత్రిగా పదవిబాద్యతలు చేపట్టిన తరువాత మెట్టమొదటిసారిగా విశాఖపట్నంలోని గల శ్రీశారదా పీఠాదిపతిస్వరూపానందేంద్రస్వామిజీ అశీస్సులు అందుకునేందుకు గాను మంగళవారము వచ్చి యున్నారు. ఈయనకు పరవాడమండలములోగల వైసిపిశ్రేణులు వైసిపిరాష్టసిఇసిసభ్యులు పైల శ్రీనువాసురావు, మండల పార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, వైసిఎి జిల్లాప్రదానకార్యదర్శి చుక్కరాము నాయుడు, అహరభద్రత సలహమండలిసభ్యులు పైల సన్యాశిరాజు, వైసిఎి మండలయూత్ అద్యక్షులు పెదిశెట్టిశేఖర్, రాష్టవిద్యార్థివిభాగం కార్యదర్శి గెడ్డంఉమతథితర్లుస్వాగతము పలికేందుకుగాను బయలుదేరి వెళ్ళారు. అనంతరము వైసిపి శ్రేణులు మాట్లడుతూ రాష్టఅభివ ృద్ధి ఒక్కజగన్ అన్నతోనే సాధ్యపడతుందని అన్నారు.

### హెచ్‌పిసిఎల్ కోఆపరేటివ్ సొసైటీ కార్మికుల అధికారిపై
## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
### -హెచ్‌పిసియల్ కోఆపరేటివ్ సొసైటీ కార్మికులు డిమాండ్



గాజువాక: హెచ్‌పిసియల్ కో-అపరేటివ్ సొసైటీ కార్మికులుపై కక్షసాధింపు దోరణి అవలంభిస్తు, కార్మికల సొమ్మును దారి మళ్లించి అధికార దుర్వినియోగం పాల్పడుతున్న సియస్ఆర్ అధికారి రాజశేఖర్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్‌పిసియల్ కో-అపరేటివ్ సొసైటీ కార్మికులు డిమాండ్ చేసారు. మంగళవారం సంస్థ ప్రధాన ద్వారం, మిలీనియం పెట్రోల్ బంకు సమీపం వద్ద నిర్వహించిన గేటు మీటింగ్‌లో హెచ్‌పిసియల్ కోపరేటివ్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ సియస్ఆర్ అధికారి రాజశేఖర్ చేస్తున్న నిర్వాహకంపై మండిపడ్డారు. నూతనంగా విధులకు హాజరైన ఆరుగురు సభ్యులకు 3నెలలుగా జీతాలు చెల్లించకుండా కో-అపరేటివ్ సొసైటీ సియస్ఆర్ రాజశేఖర్ ఇబ్బందులకు గురిచేస్తుండడం దారుణమని ఆవేదనలను వ్యక్తం చేసారు. గతంలో కార్మికుల సొమ్మును దారిమళ్లించినట్లు ఆరోపణలను ఎదుర్కోంటున్న మాజీ ప్రెసిడెంట్ ఎస్.పైడిబాబును కంపినీ బహిస్కరించిందని, అయితే ఆయనకు వత్తాసు పలుకుతూ తెరవెనుక ఒప్పందంతో ఆయనకు మేలు చేసేవిధంగా కోపరేటివ్ అధికారి రాజశేఖర్ వ్యవహరిస్తున్నాడని ధ్వజమెత్తారు. సంస్థకు వ్యతిరేకంగా కోర్టుకెక్కిన పైడిబాబుతో చేతులు కలిపి ఎలాగైన కంపినీలోకి మరల అనుమతించేవిధంగా తెరవెనుక ప్రయత్నాలకు పన్నాగం పన్నడం దారుమణి ఆందోళన వ్యక్తం చేసారు. జనరల్‌బాడీ మీటింగ్ కండక్ట చేసే అధికారం సియస్ఆర్ అధికారి రాజశేఖర్‌కు లేదని, బైలాను దిక్కరించే విధంగా చర్యలు తీసుకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పదేపదే పైడిబాబు పేరును ప్రస్తావించడం వెనుక బారీ సొమ్ము చేతులు మారినట్లు ఆరోపించారు. సియస్ఆర్ రాజశేఖర్ కార్మికులు సొమ్ములను స్వాహా చేసేందుకు సొంతంగా చెక్కు పుస్తకాన్ని సృష్టించుకొని నిధులను దారిమల్లించేందుకు ప్రయత్నం చేస్తున్న విషయాన్ని బ్యాంకు అధికారులు గుర్తించి అడ్డుతగిలినా, ఇంకా వంకర బుద్ధి మానకుండా మరిన్ని దుర్మార్గాలతో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ, కార్మిక సొమ్ములకు కన్నం పెడుతున్నాడని విమర్శించారు. నిజాన్ని అడిగితే దురుసుగా సమాధానం చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. హెచ్‌పిసియల్ సంస్థలో సొసైటీ కార్మికులుగా ఎన్నో ఏళ్లుగా విధులను నిర్వహిస్తున్నామని, అయితే ఇంతవరకు ఇటువంటి అవినీతి అధికారిని తాము ఎన్నడూ చూడలేదని ఆందోళన వ్యక్తం చేసారు. స్కాంనకు పాల్పడిన వారిని రక్షించేందుకు, కార్మికుల భవిష్యత్‌ను తాకట్టు పెట్టేవిధంగా చీకటి ఒప్పందానికి తెరతీసిన రాజశేఖర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. పై అధికారులు పట్టించుకోకపోతే నేరుగా జిల్లా కలెక్టర్ కలిసి తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మీటింగ్‌లో కో-అపరేటివ్ సొసైటీ కార్మికులు నూనెల వెంకటరమణ, ఉరుకూటి నర్సింగరావు,చెల్లిబోయిన శ్రీనివాసరావు, పిల్లాఅప్పారావు, ఉరుకూటిబాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సరస్సులో ఉక్కు ఉద్యోగి కుమారుడు కూన అవినాష్ గల్లంతు

### - కన్నీటిపర్వంతమైన కుటుంబం -




గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్ ఉక్కునగరం ప్రాంతానికి చెందిన ఉక్కు ఉద్యోగి కూన వెంకటరావు కుమారుడు అవినాష్ (32) అమెరికా న్యూజెర్సీ సరస్సులో గల్లంకావడంతో అతని కుటుంబంలో విసాదం నెలకొంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిఫ్‌కు చెందిన ఉక్కుఉద్యోగి వెంకటరావు కుమారుడు అవినాష్, ఐదేళ్ళ క్రితం ఎంఎస్ విద్యను అభ్యసించడంకోసం అమెరికా వెళ్ళాడు. అనంతరం అక్కడే ఉద్యోగం చేస్తున్నాడు. అయితే మే 28న పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని అనుకున్న అవినాష్ ఆరోజు సెలవు దొరకకపోవడంతో శనివారం స్నేహితులతో కలిసి బోటు షికారుకు వెళ్ళాడు. అనంతరం ఈతకోసం నీటిలో దిగిన అవినాష్ సరస్సు లోతుగా ఉండడంతో మృత్యువాత పడ్డాడు. ఈ విషయాన్ని స్నేహితులు విశాఖలోని ఉక్కునగరంలో ఉంటున్న కుటుంబ సభ్యులకు తెలిపడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్వంత మయ్యారు. అందివచ్చిన కుమారుడు అందనిలోకాలకు చేరడంతో కుటుంబంమంతా విసాదచాయిలతో నిండిపోయింది. మృతుడు అనకాపల్లిలో డైట్ కళాశాలలో యం.సి.ఏ అనంతరం ఎం.ఎస్సీ విద్యకోసం అమెరికా వెళ్ళి 2016లో పూర్తి చేసారు. ప్రస్తుతం న్యూజెర్సీలోని యూనియన్ పోస్టల్ సర్వీస్‌లో పనిచేస్తున్నాడు.

## పార్టీ పరాజయంపై తెదేపా ముఖ్యనేతలతో చంద్రబాబు భేటీ!

అమరావతి: పార్టీ ముఖ్య నేతలతో తెదేపా అధినేత చంద్రబాబు భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై నేతలతో చర్చిస్తున్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో పార్టీ ఘోర పరాజయంపాలైన నేపథ్యంలో క్షేత్రస్థాయి నుంచి పార్టీని ఎలా ప్రక్షాళన చేయాలి? నూతన నాయకత్వాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలి? ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై చర్చిస్తున్నట్టు సమాచారం. ఈ నెల 7 నుంచి చంద్రబాబు కొద్ది రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈలోగా పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేస్తున్నట్టు తెలుస్తోంది.

ఈ భేటీకి పార్టీ సీనియర్ నేతలు యనమల రామ కృష్ణుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, చినరాజప్ప, కళా వెంకట్రావు, సోమిరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు గల్లా జయదేవ్, కేశినేని నాని హాజరయ్యారు.

## విజయభాను పత్రికలో వార్తకు స్పందన
### కదిలిన యం ఈ ఎస్ అధికారులు



ములగాడ: మా దినపత్రికలో గత శనివారం తాగు నీరు వృధా అనే వార్తను ప్రచురించడం జరిగింది

దీనిపై యం ఈ యస్ నీటి సరఫరా విభాగం అధికారులు ఈ వార్తకు స్పందిస్తూ వారి చేసిన దప్పితాలు తెలుసుకొని మంగళవారం ఈ నీటి సరఫరా పైపులైన్ లీకు మరమ్మతులు చేసి నీటిని వృధా కాకుండా రాబోవుకాలంలో ఇటువంటి సమస్యను ఎదుర్కోకుండా ఉండేటట్లు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టారు దీంతో ఈ ప్రాంత విజయభాను పత్రికా పాఠకులు హర్షం వ్యక్తం చేశారు.

## సెంటెన్స్ హాస్పటల్ ను సందర్శించిన ఎమ్మెల్యే గణబాబు



ములగాడ: పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం శాసనసభ సభ్యులు గణబాబు మంగళవారం 48 వార్డ్ పరిధిలో గల సెంట్ ఆన్స్ హాస్పటల్ సందర్శించారు ముందుగా ఆసుపత్రి పరిపాలన విభాగం అధికారిని సిస్టర్ బిన్సీ ఎమ్మెల్యే గణబాబు

పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు అనంతరం ఆస్పత్రిలో వార్డుల్లో ఉన్న రోగులు వద్దకు వెళ్లి జరుగుతున్న చికిత్సలను అడిగి తెలుసుకుని ఆయన మాట్లాడుతూ ఇటువంటి మిషనరీ ఆసుపత్రులు పనిచేస్తున్న వైద్యులు మరియు నర్సులు సిబ్బంది పేద ప్రజలకు చేస్తున్న ఆరోగ్య సేవలను కొనియాడారు తదనంతరం ఆసుపత్రి యాజమాన్యం విందులో పాల్గొని అక్కడ నుండి సెంట్ అండ్స్ కళాశాలను సందర్శించారు సాయంత్రం సమయంలో 46 వార్డు నక్కవానిపాలెంలో క్రైస్తవ సోదరులు ఏర్పాటుచేసిన మహాసభల్లో పాల్గొని క్రైస్తవ సోదరులు శాంతిదూతగా ప్రజలకు ఎన్నో మార్గాలు చూపుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## హెచ్ఎస్ఎల్‌లో పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు న్యాయం చేసేలా కృషి చేయాలి



గాజువాక: హింధుస్థాన్ షిప్‌యార్డ్ సంస్థలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సంస్థ చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించే విధంగా వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కృషి చేయాలంటూ హెచ్ఎస్ఎల్ సంస్థ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియోషన్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేసారు.

మంగళవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని విజయసాయిరెడ్డిని కలిసి సమస్యలను తెలుపుతూ వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సంధర్భంగా హెచ్ఎస్ఎల్ సంస్థ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియోషన్ సభ్యుడు తుంపాల తాతారావు మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన అనంతరం తక్షణమే చెల్లించవలసిన బకాయిలను సంస్థ చెల్లించకుండా ఏళ్ళతరబడి తత్సారం చేస్తుందని వాపోయారు. దీని వలన ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని దీనిపై విజయసాయి రెడ్డి దృష్టిపెట్టి రిటైర్డు కార్మికులకు తగిన న్యాయం చేయాలని అసోసియోషన్ తరుపున కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

స్పందించిన విజయసాయిరెడ్డి సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించేదిశగా తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తాతారావు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో హెచ్ఎస్ఎల్ సంస్థ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియోషన్ సభ్యులు బి.సత్యానందరావు, ఎం.సన్యాసిరావు, చల్లా రామారావు, వైకాపా నాయకులు పక్కి దివాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు



పెదగంట్యాడ: జీవీయంసీ 50వ వార్డులో బాపూజీ కాలనీ దేవపర్వతంపై వేంచిన శ్రీశ్రీశ్రీ విజయకనకదుర్గ అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పర్యవేక్షణలో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారి ఉత్సవంలో భాగంగా ప్రధాన పండుగ సంధర్భంగా మంగళ వారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సంధర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ దైవబలం, స్థానిక ప్రజల ఆశిస్సులతో చిరకాల వాంఛ అయిన ఎమ్మెల్యే కోరిక నెరవేరిందని అన్నారు. స్థానిక ప్రజలవసరాలకుఅనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, సమస్యలను పరిష్కరించి ప్రజా రంజకంగా ప్రజలకు సేవలను అందిస్తానని అందుకు ప్రజల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దొడ్డిరమణ, గొలపల్లి రాంబాబు, ఆలయధర్మకర్త పల్ల అప్పలరెడ్డి, రమణమ్మ, లక్ష్మి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు బకెట్ల పంపిణీ



గాజువాక: జీవీయంసీ 52వ వార్డు షిర్డిసాయిశాంతివేదిక సమతానగర్ హౌస్ ఓనర్స్ అసోషియోషన్ ఆధ్వర్యంలో చెత్త సేకరణ కోసం ప్లాస్టిక్ బకెట్లను స్థానికులకు పంపిణీ చేసారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీవీయంసీ జోన్-5 ఇన్ చార్జ్ కమీషనర్ చక్రధరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్లాస్టిక్ బకెట్లను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లోని తడిపొడి చెత్తలను వేర్వేరుగా బకెట్లలో వేసి జీవీయంసీ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని కోరారు. స్వచ్ఛ విశాఖకు సహాయం నవాకారాలను అందజేయాలని కోరారు. పరిసరాలు శుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోషియోషన్ అధ్యక్షుడు వైవీరమణ, వీజికే రెడ్డి, కేవీ భీమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. ఏ: చెత్త బకెట్లను అందజేస్తున్న దృష్యం.



పెదవాల్తేరులో వెలసిన కరకచెట్టు పోలమాంబ అమ్మవారి విగ్రహాన్ని మంగళవారం దర్శించుకుని మొక్కుబడి తీర్చుకున్న విశాఖ తూర్పు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు. ఈ కార్యక్రమంలో చోడే పట్టాభిరామ్, పోతన్ రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు



24వ వార్డు టీడీపీ అర్బన్ జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు బెహరా వెంకటరత్నం దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ను పుష్పమాల వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులంతా ధన్యవాదాలు తెలిపారు,

## 7 న మండల సర్వసభ్య సమావేశం

అచ్యుతాపురం : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 7 వ తేదిన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గం .లకు జరుగునని ఎంపీడీఓ బలరాముడు మంగళవారం తెలిపారు .ఈ సమావేశానికి మండలంలో వివిద శాఖ అధికారులు ,ఎంపిటీసీ లు హజరుకావాలన్నారు .

## ఎమ్మెల్యే పర్వత ను కలసిన జర్నలిస్టు

అన్నవరం : గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ గారి స్వగృహంలో మంగళవారం ఉదయం సత్తి బాలకృష్ణమూర్తి (సీనియర్ జర్నలిస్టు, విశాలాంధ్ర)తో పాటు పలువురు విలేకరులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంలో నేను మీరందరూ నాపై పెట్టిన బాధ్యతపై ఏ ఏ స్టేజీలలో మన ఇండ్ల స్థలాల పరిస్థితి ఉందో అన్నది ఎమ్మెల్యే ప్రసాద్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రభుత్వం విలేఖర్ల ఇండ్ల స్థలాలు, గృహనిర్మాణం విషయమై ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా పెట్టడం జరిగిందని ఆయన వివరించారు.

## అంటువ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
### డాక్టరు దుర్గా ప్రసాద్

రావులపాలెం : గ్రామ గ్రామాన తిరుగుతూ గ్రామాల్లో ఎక్కడా అంటువ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత ఆశాకార్యకర్తలదే అని ఊబలంక పిహెచ్‌సి డాక్టరు దుర్గా ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల పరిధి ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తల ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఆశా కార్యకర్తలు ఎన్.సి.డి. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి మధుమేహము, రక్తపోటు, సెర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి వ్యాధుల గూర్చి ఆశా కార్యకర్తలు సర్వే చేయాలని సూచించారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి అటువంటి వ్యాధులు ప్రభలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగు పర్చేందుకు స్క్రీనింగ్ నిమిత్తం ఆసుపత్రికి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టరు ఎమ్ శైలజారాణి, వి. కన్నాంబ, ఎమ్‌పిఈఓలు యం.ఎస్.ఎస్. సాయిరాం, పిడిడి బిషప్, జి. సత్యవతి, సూపర్‌వైజర్ సామ్యూల్ రాజు, నారాయణమ్మ, ఎస్.వి. సత్యనారాయణ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు పెంపుపై ఆశా కార్యకర్తల హర్షం

రావులపాలెం : అధికారంలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే తమ జీతాలు 3 వేల నుంచి 10 వేలు చేయడంపై ఆశా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తల యూనియన్ నాయకురాలు ఎమ్. దుర్గ లక్ష్మి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాదయాత్రలో ఆశా కార్యకర్తల సమస్యలు తెలియజేస్తూ తమ జీవితాల్లో వెలుగులు నింపాలని వినతిపత్రం అందించామని, అధికారంలోకి రాగానే తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశా కార్యకర్తలకు 3 వేల నుండి 10 వేలు జీతాల పెంచారని తెలిపారు. ఈ సందర్భముగా స్వీట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేసారు. జాతీయ రాష్ట్రీయ ఆరోగ్య కార్యక్రమాల్లో మరింతగా పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అందరం కలసి అంకిత భావంతో పనిచేస్తామని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# మానవత్వం చాటిన సీఎం జగన్..









విశాఖపట్నం శ్రీ శారదా పీఠము లో శ్రీ స్వరూపానంద సరస్వతి దువ్వాడ శ్రీనివాస్ ని పరిచయం చేస్తున్న ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి











సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మొదటిసారిగా విశాఖపట్నం వచ్చిన గౌరవ నీయులైన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విశాఖలో శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామీజీ ఆశ్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు .

తిరిగి వెళుతుండగా రోడ్డు పక్కన బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న మా స్నేహితుడిని కాపాడండి అంటూ బ్యానర్ పట్టుకున్న కొంతమంది యువతీ యువకులు కనిపించారు. వీరిని చూసిన జగన్ వెంటనే కాన్వాయ్ ఆపించి కిందికి దిగి నేరుగా వారి వద్దకు



కేన్సర్‌తో బాధ పడుతున్న తమ స్నేహితుడు నీరజ్ ఆపరేషన్‌కు రూ.25 లక్షలు ఖర్చవుతుందని, 30 తేదీలోగా అతడికి ఆపరేషన్ చేయించాలని ముఖ్యమంత్రితో వారు చెప్పారు. వారి మాటలను ఆలకించిన సీఎం జగన్.. ఆపరేషన్‌కు వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కాటమనేని భాస్కర్‌కు ఆదేశాలిచ్చారు. ముఖ్యమంత్రి మానవత్వంతో స్పందించి తమ స్నేహితుడికి సాయం చేస్తామని చెప్పడంతో నీరజ్ మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. జగన్ లాంటి మంచి ముఖ్యమంత్రిని ఇప్పటి వరకు చూడలేదని, ఆయనకు చేతులెత్తి మొక్కుతున్నామని అన్నారు.

ఏపీ అడ్వకేట్ జనరల్‌గా సుబ్రమణ్య శ్రీరామ్‌ను నియమిస్తూ సీఎస్ సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు.

**నవరత్నంలా పాలించు**

ఎంపీలు, ఎమ్మెల్యేలు, వైకాపా నేతలు జగన్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

**ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు**

మంగళవారం ఒక రోజు పర్యటనకు విశాఖపట్నం వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ముగించుకొని సాయంత్రం గం 3-04ని. లకు తిరిగి విమానంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు. ఆయనకు విమానాశ్రయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సాదరంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో ఎంవివి సత్యనారాయణ, గొట్టేటి మాధవి, వైయస్సార్ సిపి నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు దాడి వీరభద్రరావు, జిల్లా కలెక్టర్ కె భాస్కర్, వి ఎం ఆర్ డి ఎ వైస్ చైర్మన్ బసంత్ కుమార్, జీవీఎంసి కమిషనర్ హరి నారాయణన్, జి సి సి ఎం డి టి.బాబూరావు నాయుడు, జాయింట్ కలెక్టర్ సృజన, పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బాలాజీ, జిల్లాలోని శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, గుడివాడ అమర్నాథ్, అదీప్ రాజ్, కరణం ధర్మశ్రీ, పెట్ల ఉమాశంకర్ గణేష్, గొల్ల బాబురావు, యు వి రమణ మూర్తి రాజు తదితరులు ఉన్నారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న

# శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల

### 2010వ సంవత్సరంలో కోస్తాంధ్రాలో ఇంటర్ విద్యావ్యవస్థలో అత్యుత్తమ ఫలితాలు

విశాఖపట్నం : సాధించుటకుగాను శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల స్థాపించడమైనది. ఈ కృషిలో బాగంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రుల మన్ననలను చూరగొంటూ ముందుకు పయనించుచున్న ఈ కళాశాల 2019 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపిసిలో 12 మంది, బైపిసిలో 10 మంది మరియు ఎంఇసిలో 1 విద్యార్థి 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించారు. ఎంసెట్ లో అనేక ఉత్తమ ర్యాంకులను సాధించి తమ విద్యను పూర్తి చేయడమె కాకుండా పేరుగాంచిన కంపెనీలలో మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో మా విద్యార్థులు స్థిరపడినారని సగర్వంగా తెలియజేయుచున్నాము. కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా తక్కువ ఫీజుతోనే విద్యార్థులకు స్టడి మెటిరీయల్ అన్ని సబ్జెక్టులలో అందించడంతొపాటు వాటి ద్వారా స్టడీహవర్స్ లలో వారికున్న సందేహాలను అత్యంత అనుభవం కలిగిన అద్యాపకులు ఎప్పటికప్పుడు నివృత్తి చేయుదురు. జూన్ నెల నుండి అక్టోబర్ నెలాఖరుకు సిలబస్ పూర్తిచేయడం జరుగును.

నవంబరు, డిసెంబరు నెలలలో మొదటి రివిజను, తిరిగి జనవరి, ఫిబ్రవరి నెలలలో రెండవ రివిజను జరుగును. విద్యార్థులకు వారాంతపు పరీక్షలు, త్రైమాసిక, అర్థ సంవత్సర మరియు సంవత్సరాంతర పరీక్షలను నిర్వహించి వాటి ఫలితాలను వెనువెంటనే తల్లిదండ్రులకు తెలియజేయడం జరుగును.

విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికై అత్యుత్తమ శిక్షణ కలిగిన వ్యక్తిత్వ నిపుణులచే అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగును. కళాశాలలో అర్హత కలిగిన విద్యార్థులకు ఉపకార వేతన సదుపాయం కలదు. 10వ తరగతిలో అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించినవారికి ఫీజులో రాయితీ ఇవ్వడంజరుగుతుందని, ఈ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకొవలసిందిగా

**కళాశాల ప్రిన్సిపాల్ పి. సత్యనారాయణ విద్యార్థుల సక్సస్ మీట్ లొ తెలియజేసినారు.**

**ఒత్తిడికి దూరంగా ఉంచాలి:**

మనసిక ఒత్తిడిలేని సృజనాత్మక విద్యను అందించ డమే లక్ష్యం. నేటి వేగవంతమైన పోటీ ప్రపంచంలో మౌలిక పాఠ్యంశాలు. కమ్యూనికేషన్ స్కిల్స్ అత్యంత కీలకం. ఇవే నేటి విద్యార్థి గేలుపును నిర్ణయిస్తాయి. సహజంగా విద్యార్థుల్లో ఉండే పరీక్షల భయం, మానసిక ఒత్తిడి పోగొట్టి ఏకాగ్రతను పెంపొందిం చడంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం.



**-- టి. రవిశంకర్ వర్మ, కళాశాల కరస్పాండెంట్.**

## ఒత్తిడి లేని విద్యే మా లక్ష్యం:

ఒత్తిడి లేని విద్య అందించాలన్నదే మా ప్రధాన లక్ష్యం. కేవలం ర్యాంకుల కోసమే ఆరాటపడకుండా సమాజ అవసరాలకు అను గుణంగా కావలసిన నైపుణ్యాన్ని అందజేస్తున్నాం. --



**యస్. నారాయణ మూర్తి, డైరెక్టర్**



**కళాశాల ప్రిన్సిపాల్ పి. సత్యనారాయణ**

## సీఏ-సీపీటీలో శిక్షణ్ ఇస్తున్న ఏకైక సంస్థ

సీఏ చేయాలనుకునే విద్యార్థులకు ఎం ఇసి గ్రూప్ తో పాటు సిఏ-సీపీటీ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్న కోస్తాంధ్రాలో ఏకైక సంస్థ కాశ్యప్. ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తూ కోర్సుకు అవసరమైన మెటిరీయల్ ను విద్యార్థులకు అందజేస్తూన్నాం. కోర్సుకు సంబందించి ఎప్పటికప్పుడు మోడల్ టెస్టులు పెడుతున్నాం.



**-- కె. వెంకటెష్, సీఏ-సీపీటీ కోర్సు కో-ఆర్డీనేటర్**

**ఆధునిక రంగరిస్తున్నాం**

మారుతున్న పరిస్తుతులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను విద్యా ర్థులకు అందించేందుకు కృషిచేస్తున్నాం ఈ ప్రయత్నంలో భాగంగ ఇప్పటికే పలు సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చాం సాంకేతిక మార్పు లను నిరంతరం క్షుణ్ణంగ పరిశీలిస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్నాం -



**ఆర్ శ్రీనివసరావు, ఆంగ్ల అధ్యాపకులు.**

**అత్యుత్తమ శిక్షణ:-**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు యాజమాన్యం ఎంతో కృషి చేస్తుంది అత్యత్తమ శిక్షణ ఇచ్చి లక్ష్యాలు సాధించడానికి దొహదం చేస్తున్న అధ్యాపకులకు కృతజ్ఞతలు విద్యార్థుల పై ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండ అహ్లాదకర వాతావరణం లో బోధన సాగిస్తున్నారు



**-- కె. లీలా కుమార్, విద్యార్థి.**

బంగారు భవిష్యత్తుకు బాటలు కేవలం చదువే కాకుండా సమాజ అవసరాలకు అనుగుణంగా కావలసిన నైపుణ్యాలను అలవరుస్తున్నారు. విద్యార్థులకు మంచి బోధన అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు యాజమాన్యం కృషి చేస్తుంది.



**-- కె. యామిని, విద్యార్థిని.**

# 'పోలీసు' స్టేషన్‌లో 'దొంగలు'



కంచరపాలెం: ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో అవినీతి నిరోధక శాఖ తనీ ఖీలు లలో ఓ హెడ్ కానిస్టేబుల్ ,రైటర్ పట్టుబడ్డారు . ఈ మేరకు ఏసిబి డీ ఎస్ పి రంగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆనంద్ కుమార్ ఇటీవల ఓ కేసులో ఏర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో గత పదిరోజుల ముందు ఫిర్యాదు ఇచ్చాడు .అయితే ఈ కేసులో తనకు న్యాయం చేయాలంటే పోలీసులు రూ 30వేల రూపాయలు తమకు ఇవ్వాలని ఏర్పోర్ట్ పోలీస్ సిబ్బంది డిమాండ్ చేశారు అయితే తమ దగ్గర అంతసొమ్ము లేదని ఈ సొమ్మును దపదఫాలుగా తమకు ఇస్తానని చెప్పగా గత నెల 31 న రూ 15 వేల రూపాయలు ఎన్ఎడి జంక్షన్ దగ్గర గోంగూర సమీపంలో హెడ్ కానిస్టేబుల్ బంగారు నాయుడుకి ఇచ్చాడు .మిగతా సొమ్ము ను త్వరలో ఇవ్వాలని తమపై ఒత్తిడి చేశారని ఫిర్యాదులు ఆవేదన వ్యక్తం చేసినట్టు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు .అయితే ఈ రోజు ఫిర్యాదారుని బంగారునాయుడు ఫోన్ చేయగా మిగతా సొమ్మును ఈ రోజు ఏర్పోర్ట్ పోలీస్టేషన్లో రూ 15 వేల రూపాయలు హెడ్ కానిస్టేబుల్ బంగారునాయుడు తీసుకుని రైటర్ మంత్రి శ్రీనివాసరావుకు అవగా మహంతి తన జేబులో పెట్టుకుని ఒక్కసారిగా మూకుమ్మడిగా ఏసీబీ అధికారులు వారి ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు .అయితే ఈ కేసులో సీఐ జెరిపోతుల శ్రీనివాస్ రావు ప్రమేయం ఉందా లేదా అన్న విషయం దర్యాప్తు ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని ఎస్ డీఎస్పీ ఎస్ రంగరాజు పేర్కొన్నారు .ఇందులో భాగంగా సిఐ శ్రీనివాస రావు ఇంట్లో సోదాలు చేస్తున్నట్లు సమాచారం .ఈ తనిఖీల్లో సిఐ లక్ష్మణమూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# వీరుమామ ఆద్వర్యంలో లైఫ్ గురు ... కార్యక్రమానికి శ్రీకారం.




సుమారు పదేళ్ల పాటు ఎఫ్.ఎం రేడియో చరిత్రలో నం 1 రేడియో జాకీ స్థానాన్ని లవ్ గురు ,వీరుమామగా ఎన్నో మంచి కార్య క్రమాలతో , సమాజం లో ప్రతి అంశాన్ని మంచి కోసం ,సంస్కృతి కోసం, సమాజ గౌరవం కోసం ఒక ఈవెంట్ డిసైనర్ గా సుమారు 3000 ఈవెంట్స్ ను నిర్వహించిన వీరుమామ,సరికొత్తగా లైఫ్ గురు అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. మన సమాజంలో ప్రతి ఒక్కరికి ఎన్నో బాధలు, రుగ్మతులు,మరియు భయాలతో బ్రతుకుతూ ఉంటారని, అలాగే ప్రతి విషయాన్ని ఎవరికీ చెప్పాలో తెలియక కుడా ఎంతో మంది లోపల కుమిలి పోతుఉంటారని, అందుకే ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి మంచి జరుగుతాడని. ఈ కార్యక్రమంలో విద్య, కుటుంబం, దైవత్వం, భయం, కంగారు, మానసిక ఒత్తిడి, యవ్వనం ,ప్రేమ, ఆర్థిక సమస్య,వ్యాపారం,వెన్నుపోటు.చుట్టుపక్కల వాళ్ళ నుండి సమస్యలు,నమ్మకం,మూఢ నమ్మకాలూ,ఓడిపోతాం అనే భయం ఇలా ఎటువంటి సమస్య ఐన ,10 మంది నిపుణుల సలహాలతో సమాధానాలతో కున్నా ఒక సరికొత్త కార్యక్రమాన్ని రూపిందించామని, ఇది అందరికి ఉచితమని తెలిపారు. సమస్యలు ఎవరికీ ఉన్న సమాధానాలు చెప్పేటప్పుడు తమ పేర్లు చెప్పకుండా సమాధానాలు చెప్పటం జరుగుతుందని తెలిపారు.

